సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 15, నవంబర్ 2023 పేజీలు - 8

### కుంభం అనిల్ కుమార్‌రెడ్డి గెలుపు కోసం 23వ వార్డులో

# ఇంటింటి ప్రచారం నిర్వహించిన కుంభం కీర్తి రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని 23వ వార్డులోని ఇందిరానగర్, పోచమ్మ వాడ, కామునికాంత, బ్రాహ్మణవాడలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి గెలుపు కోరుతు,వారి కూతురు కుంభం కీర్తి రెడ్డి ఇంటింటి ప్రచారంను నిర్వహించారు. వీరి వెంట వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రమోద్ కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,

మిగతా 2లో

# మునుగోడు గడ్డ మీద మళ్లీ ఒక అవకాశం ఇవ్వండి

### మునుగోడు నియోజకవర్గాన్ని అద్దంలా మార్చుతా

### మునుగోడు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

### నా తల్లిదండ్రుల సాక్షిగా చెప్పింది చేస్తా చేసేదే చెబుతా

### బోనాలతో, బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికిన మహిళామణులు, గ్రామ ప్రజలు

### మండలంలోని చోల్లేడు గ్రామ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి





మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు గడ్డ మీద మళ్లీ ఒక అవకాశం ఇవ్వండి మునుగోడు నియోజకవర్గాన్ని అద్దంలా మార్చుతానని మునుగోడు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం మండలంలోని చోల్లేడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ శ్రేణులు, నాయకులు బోనాలతో, బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికినారు. అనంతరం ఎన్నికల ప్రచార సభలో గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామానికి సంబంధించిన బిటి రోడ్లు శంకుస్థాపన చేసి మంజూరు చేశామన్నారు. అందులో భాగంగానే చల్లేడు టు బోడంగపర్తి బీటి రోడ్డు మంజూరు చేశామని గుర్తు చేశారు అదే విధంగా మళ్ళి ఒకేసారి ఇవ్వండి ఎమ్మెల్యేగా గెలిపించండి మునుగోడు నుండి చెల్లేడు గ్రామానికి డబల్ రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నా తల్లిదండ్రుల సాక్షిగా చేసేదే చెప్తా చెప్పిందే చేస్తానని గ్రామ ప్రజలకు తెలిపారు. ప్రతి గ్రామంలో 90% పనులు పూర్తి చేసామని, రోడ్లు, సిసి రోడ్లు, డ్రైనేజీలు అవసరం

మిగతా 2లో

# పైళ్ళ గెలుపు కోసం పైళ్ళ వనిత, మన్విత రెడ్డి జోరుగా ప్రచారం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంగళవారము భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి గ్రామంలో పైళ్ల శేఖర్ రెడ్డి కూతురు పైళ్ళ మన్విత రెడ్డి, జూలూరు గ్రామంలో పైళ్ళ వనిత శేఖర్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధిని గూర్చి ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. మరోసారి ఆశీర్వదించి పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్,సర్పంచులు అందెల హరీష్ యాదవ్ ,యాకరి రేణుక నర్సింగ్ రావు, ఎంపీటీసీలు బంధారపు సుమలత లక్ష్మణ్ ,బొచ్చు శంకరమ్మ కిష్టయ్య, ఉప సర్పంచ్ సుర్వి కాటంరాజు,గ్రామ శాఖ అధ్యక్షుడు ప్యాట చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షుడు అందేల మహేష్ యాదవ్, రంగ విశ్వనాథం, పాముకుంట్ల బసవయ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఒక్కసారి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

### – కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



వలిగొండ, మేజర్ న్యూస్ ః తనుకు ఈ ఎన్నికల్లో ఒక్క సారి అవకాశం ఇవ్వండి, ఈ ప్రాంతంను అబివృద్ధి చేస్తాను అని భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల పరిదిలోని లోతుకుంట, గొల్లపెల్లి, మైసంబావి, దాసిరెడ్డిగూడెం, రెడ్లరేపాక, కంచనపల్లి, మాధవ నగరం,పహిల్వాన్‌పురం గ్రామాలలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తిరిగి, ఇటివల కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన "ఆరు గ్యారంటి"పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని తెల్పారు. గత 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ మోసపూర్తి హామీలతో ప్రజలను మోసం చేసినదని తెల్పారు. ఈ బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగినదని తెల్పారు. తనుకు కాంగ్రెస్ పార్టీ గుర్తు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించి ఈ ప్రాంత అబివృద్ధికి దోహదపడాలని కోరారు.

# కుంభం సమక్షంలో పలువురి చేరిక

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన పలువురు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు గౌడ సంఘం అధ్యక్షులు కాసుల మల్లేశం గౌడ్, జగన్ గౌడ్ ,గణేష్ గౌడ్, కాసుల చిన్న గణేష్ గౌడ్, లింగం గౌడ్ ,సాయి గౌడ్, కందకట్ల మధుసూదన్ రెడ్డి, మన్నే రాజశేఖర్ రెడ్డి, కట్ట కిరణ్ రెడ్డి, రాజశేఖర్ మరియు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ పకీరు మల్లారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పకీరు నర్సిరెడ్డి, పకీరు దయాకర్ రెడ్డి గట్టు రాంరెడ్డి మరియు ఉప సర్పంచ్ తవిటి తిరుమలేశా, వార్డు సభ్యులు గట్టు రవీందర్ రెడ్డి ,సుక్క సురేష్, కాసుల మల్లేష్ గౌడ్ ,లంకల బాలమ్మ, పకీరు ప్రియాంక రాఘవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

వివరాలు 8లో

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం

### ముమ్మరంగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

సూర్య



# శానంపూడి గెలుపు కై జాన్పాహడ్‌లో ఇంటింటి ప్రచారం

## ప్రజల్లోకి బీఆర్ఎస్ మానిఫెస్టో



పాలకీడు, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని జాన్ పహాడ్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపుకై మండల పార్టీ అధ్యక్షుడు కిష్టపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు బిఆర్ఎస్ మానిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంతవరకు ప్రతి ఇంటికి అందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రైతాంగానికి జరిగే నష్టాన్ని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన సంక్షేమం మళ్ళీ గెలిస్తే వుండే ఉపయోగాలు చెప్పారు. వృద్ధులకు, వితంతువులకు ఆసరా పెన్షన్ స్కీము రూ.5000, మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ.3000, ప్రతి కుటుంబానికి 5 లక్షల భీమా, 500 లకే వంటగ్యాస్ సిలిండర్ వంటి పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటేసి హుజూర్‌నగర్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాగా మండల వ్యాప్తంగా ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అంజిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారీ మెజారిటీతో గెలుపు కాయమన్నారు. ఈ కార్యక్రమంలో పాలకీడు మండల బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి అప్పిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు తాటికొండ వెంకట్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మమత, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకే కోవకు చెందిన పార్టీలు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణ కాంగ్రెస్ మైనార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య నాయకులు మాటలాడుతు బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకే కోవకు చెందిన పార్టీలు అని అన్నారు. ఈ సారి మైనార్టీలు అందరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ది కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని గెలిపించుటకు ముందుకు వచ్చారని తెల్పారు. గత 10 సంవత్సరాలుగా మైనార్టీలను బీఆర్ఎస్ పార్టీ మోసం చేసినదని తెల్పారు.గతంలోనే దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు అమలు చేసినారని తెల్పారు. తెలంగాణ రాష్ట్రంలోని బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపీ మూడు పార్టీలు ఒకటేనని తెల్పారు. ఇటివల కాంగ్రెస్ పార్టీ ముస్లీంలకు ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించినదని తెల్పారు. ముస్లీంల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ దోహదపడుతుందని తెల్పారు. ఈ కార్యక్రమములో మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ రషీద్ హుస్సేన్, నాయకులు ఎండి రఫీయోద్దీన్ గౌరి, ఎండి అమిర్, ఎండి ఆబిద్ ఆలీ,ఎండి కౌసర్, మజహర్, ఆతిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం నిర్వహించిన కుంభం కీర్తి రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

పోతంశెట్టి మంజుల, పడిగెల ప్రదీప్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుంభం కీర్తి రెడ్డి ఇంటింటికి తిరుగుతు,మాటలాడుతు గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు మోసపూరిత హమీలతో మోసం చేసిందని,గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అబివృద్దే,నేటికి కాలనీలలో కన్పిస్తుందని అన్నారు.ఆనాడు కాంగ్రెస్ హయంలో కట్టిన ఇందిరమ ఇండ్లు తప్ప ఎలాంటి అబివృద్దికి నోచుకోలేదని తెల్పారు.భువనగిరి లసమర్ద ఎమ్మేల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాలనలో భువనగిరి అబివృద్దిలో కుంటు పడినదని తెల్పారు.నేటికి స్లామ్ ఎరియాలలో పేదలు ఒకే ఇంటిలో రెండు,మూడు కుటుంబాలు జీవిస్తున్నాయని తెల్పారు.సంక్షేమ పథకాలు కేవలం బీఆర్ఎస్ వారికే అందుతున్నాయని తెల్పారు.ఈ ఒక్క సారి కాంగ్రేస్ అభ్యర్ది కుంభం అనిల్ కుమార్‌రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించి,భువనగిరి పట్టణ అబివృద్దికి చేయూత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమములో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మందుల సామేల్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి మందుల సామేల్‌ను అత్యధిక మెజార్టీతో టీపిసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పార్టీ అద్యక్షుడు కందాల సమరం రెడ్డి తధ్యక్షతన మండల కేంద్రంలోని సీఎంఆర్ ఫంక్షన్‌హల్‌లో శాలిగౌరారం యూత్ కాంగ్రేస్ బూత్ ఇంచార్జి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ చేసిన అభివృద్ధిని, ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను గ్రామాలలో విస్రృతంగా ప్రచారం చేయాలన్నారు. సామేల్‌ను అభ్యర్ధిగా ప్రకటించిన తర్వాత బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రేస్ లోకి భారీగా వలసలు పెరిగాయన్నారు. ఇదే ఊపుతో కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ నెల 15 రోజుల పాటు పనిచేస్తే భారీ మెజార్టీతో సామేల్ గెలుస్తాడన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, బూత్ కమిటి అధ్యక్షులు పాల్గొన్నారు.

# రాంపూర్ గ్రామములో బీఆర్ఎస్ పార్టీ తరుపున ప్రచారం నిర్వహించిన గట్టు తేజస్వీ నిఖిల్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః మండల పరిదిలోని రాంపూర్ గ్రామములో ఆలేరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ది గొంగిడి సునిత మహేందర్‌రెడ్డిని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను ఇంటింటికి తిరిగి కోరారు.ఈ సందర్భంగా ప్రభుత్వం క్రీడలకు పేద్ద పీట వేస్తు జిల్లాలో మీనీ స్టేడియంలను,గ్రామాలలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసి, క్రిడాకారులను ప్రోత్చహించినదని తెల్పారు.ప్రభుత్వం అందించిన పథకాలను వివరించారు.అనంతరం యువకులు గట్టు తేజస్వీ నిఖిల్‌ను ఘనంగా సన్మానించారు.

# మునుగోడు గడ్డ మీద మళ్లీ ఒక అవకాశం ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న చోటా వేయించామని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల విషయంలో రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి కార్యక్రమాలతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను కూడా అత్యధికంగా పంపిణీ చేశామని ప్రతి ఒక్కరికి జవాబుదారి తరంగా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఉప ఎన్నికల్లో మీరు దీవిస్తే కేవలం ఒక సంవత్సరము వ్యవధిలోనే 570 కోట్ల రూపాయలతో మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని ఇంకా ఐదు సంవత్సరాల అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అద్దంలా మార్చుతానని గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించే విధంగా ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందిస్తానని గ్రామానికి సంబంధించిన అన్ని రకాల అభివృద్ధి పనులను దగ్గరుండి చూసుకుంటానని మరొకసారి కెసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీని దీవించి, ఆదరించి కారు గుర్తుకు ఓటెయ్యాలని ఈ సందర్భంగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం చైర్మన్ పల్లె రవికుమార్, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, గ్రామ సర్పంచ్ జెనిగల సైదులు మహేశ్వరి, బిఆర్ఎస్ నాయకులు పోలగోని సైదులు గౌడ్, ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగపాక ఏసు, ముప్ప వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అడ్డగూడూరు మండలంలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్



అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం అడ్డగూడూరు మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు జిల్లా కో ఆప్షన్ మెంబర్ గుండిగ జోసఫ్, వైస్ ఎంపీపీ దైద పురుషోత్తంరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ సంగు సురేందర్‌రెడ్డి, డి.రేపాక కృషి యూత్ సభ్యులు ముక్కాముల శ్రీకాంత్‌తో పాటు గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ సామేలు గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి గెలిపించాలని అన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు కూడా లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, చౌళ్ళరామారం సర్పంచ్ జోజి, పరుశరాములు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత చైతన్య యువజన పార్టీలో చేరికలు



కోదాడ, మేజర్‌న్యూస్ : భారత చైతన్య యువజన పార్టీలో కొమరబండ, ఆకుపాముల, దోరకుంట గ్రామాలకు చెందిన పలువురు కార్యకర్తలు పార్టీలో చేరారు. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అబ్దుల్ మాలిక్ పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. షేక్ నాగుల్ మీరా, అమీద్, పాషి, జానీ తదితరులు పార్టీలో చేరారు.

# మోత్కూర్ మున్సిపాలిటిలో కాంగ్రేస్‌లో భారి చేరికలు

మోత్కూర్ మేజర్‌న్యూస్ః తుంగతుర్తి కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్ది మందుల సామేల్ సమక్షంలో మోత్కూరః పట్టణానికి చెందిన బీఆర్ఎస్ మరియు బీజేపీ నాయకులు,కార్యకర్తలు కాంగ్రేస్ పార్టీలో చేరినారు.వారిని కాంగ్రేస్ పార్టీలోకి సాదరణంగా అహ్వానించారు.పట్టణంలోని గడి బజారు,సుందరయ్య కాలనీ,గాంధీనగర్ కు చెందిన నాయకులు.ఈ కార్యక్రమములో మండల కాంగ్రేస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ,జిల్లా కాంగ్రేస్ నాయకులు పైళ్ల సోమీరెడ్డి,జిల్లా ప్రదాన కార్యదర్శి కంచర్ల యాదగిరిరెడ్డి,ఆవిశెట్టి అవిలిమల్లు,పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు గుండగోని రామచంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ బైక్ ఢీ యువకుడు మృతి





నాగార్జునసాగర్, మేజర్న్యూస్ : రోడ్డు ప్రమాదంలో బైక్ బైక్ ఢీకొని యువకుడు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయినాయి. హాలియా పట్టణం పగవానికుంట వద్ద ప్రమాదం జరిగినది. పర్వేదుల సుద్దబావి తండా గ్రామానికి చెందిన రామావత్ బాలు అనే యువకుడు ఆలియా పట్టణంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాదం సభకు హాజరై తిరిగి ప్రయాణంలో బైక్ పై వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. ఎదురుగా వస్తున్న మరొక బైక్ ఢీకొట్టడంతో బాలు అక్కడికి అక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మరొకరికి గాయాలు కావడంతో దగ్గరలో ఉన్న హాస్పిటల్ తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



చిట్యాల, మేజర్న్యూస్ : జాతీయ రహదారి 65 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) మండలం, కిష్ట సముద్రం గ్రామంకి సల్లగుండ్ల సైదులు మరణించడం జరిగింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సోమవారం హైదరాబాదు నుండి టిఎస్07 ఎఫ్ఎల్6110 నెంబర్ గల బజాజ్ పల్సర్ బైక్ పై తన స్వగ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలో చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులో రోడ్డు పై టిఎస్ 12 యుడి 3376 నెంబర్ గల పాల ట్యాంకర్ డ్రైవర్ తన లారీని ఎలాంటి సిగ్నల్స్ వేయకుండా నిర్లక్ష్యంగా రోడ్డుపై ఆపి ఉంచడం వలన మృతుడు లారీని వెనుక నుండి ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతుని భార్య సల్లగుండ్ల నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రవికుమార్ తెలిపారు.

# గోంగ్రడియాల శివాలయంలో పద్మావతి పూజలు





కోదాడ, మేజర్ న్యూస్ : అనంతగిరి మండలంలోని గోంగ్రడియాల శివాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చందర్ రావు తదితరులు పూజల్లో పాల్గొన్నారు. గోంగ్రడియాల, కిష్టాపురం గ్రామాల్లో పద్మావతి ప్రచారం చేశారు. హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, కొణతం ఉమ, శ్రీనివాసరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎదిరించేవారు లేకపోతే బెదిరించే వాడిదే రాజ్యం

## బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్



చెవ్వెంల, మేజర్న్యూస్ : సూర్యాపేట నియోజకవర్గం చివ్వెంల మండలం మంగలి తండా, వాల్య తండా, జగన్ తండా గ్రామాలలో మంగళవారం బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి తండాలో జానయ్య కు మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా జానయ్య యాదవ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికలలో సరైన అభ్యర్థినీ ఎన్నుకొని ఓటు వేయాలని కోరారు. ఓట్లు వేసిన నాయకులను ఎదిరించకపోతే బెదిరించి రాజ్యపాలన చేస్తారని అన్నారు. ఓట్లు వేసిన ప్రజలకు అన్యాయం చేయాలని కోరితే అక్రమ కేసులు బనాయించి మంత్రి జగదీష్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి జగదీష్ రెడ్డి ఆగడాలను అరికట్టడానికి నేను మారానని అలాగే మనం మారి మనతోనే మార్పు కోరుకోవాలని సూచించారు. గత ఎన్నికల్లో ఈ నియోజకవర్గానికి చెందిన వారిని కూడా సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు గెలిపించారని ఈసారి స్థానికుడైన జానయ్యకు ఓటేసి గెలిపించాలని కోరారు. సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం 200 మంది బిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారి సమక్షంలో బిఎస్పి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఐలాపురం సర్పంచ్ బోడబట్ల సునీత శ్రీను, మాజీ ఎంపిటిసి గడ్డం సైదులు, సుంకర బోయిన రాజు, దేశబోయిన సురేష్ , కిరణ్, మహేష్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు పైళ్ల శేఖర్ రెడ్డికి విజయ సోపానాలు

## స్త్రీ,శిశు సంక్షేమ స్థాయి జిల్లా చైర్మన్ గోళి ప్రణీతపింగల్ రెడ్డి

బీబీనగర్, మేజర్, న్యూస్ : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథ కాలు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి విజయానికి సోపానాలు అని స్త్రీ, శిశు సంక్షేమ స్థాయి జిల్లా చైర్మన్ స్థానిక జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి అన్నారు. మంగళవారం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సూర్య దిన పత్రికతో మాట్లాడారు.భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు ఖాయమంటూ అనేక సర్వేలు చెప్తుతున్నాయని నిజానికి వాస్తవం అని అన్నారు.రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చినంత ప్రాధాన్యం ఏ ఇతర రాష్ట్రాలు ఇవ్వలేదనటానికి తెలంగాణ సంక్షేమ పథకాలు ఉదహరణే అన్నారు.తె లంగాణ రాష్ట్రం రాక ముందు అనేక కరువు సంక్షోభం ఉండేదని రాష్ట్రం ఏర్పడిన తర్వాత వివిధ రంగాలలో వేగంవంతమైన అభివృద్ధిని సాధించామని తెలిపారు. దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తీర్చిదిద్దారని అన్నారు. అదేవిధంగా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నియోజకవర్గ ప్రజల కోసం ప్రభుత్వ పథకాలతో పాటు తన సొంత నిధుల నుండి పేద ప్రజలకు సహాయం అందజేస్తున్నారని,పేదల గుండెల్లో చెరిగిపోని గూడు కట్టుకున్నారని అన్నారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని అలాంటి గొప్ప మనస్సు నాయకులను గెలిపించుకోవాలని కోరారు.తెలంగాణ పథకాలు నిరంతరం కొనసాగే విధంగా ప్రజలు సహకరించాలని అన్నారు.కారు గుర్తుకు ఓటు వేసి పైళ్లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.పైళ్లను గెలుపించుకుంటే భువనగిరి మరింత అభివృద్ధి సాధిస్తుందని గోళి ప్రణీతపింగల్ రెడ్డి అన్నారు.



# సొంతగూటికి చేరిన బుజ్జి కుమార్ నాయక్



దేవరకొండ, మేజర్న్యూస్ః సొంత గూటికి చేరిన అచ్చమ్మకుంట తండా సర్పంచ్ బుజ్జి కుమార్ నాయక్ ఇటీవల కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కిషన్ నాయక్ గారి ప్రధాన అనుచరుడు అయిన దేవరకొండ మండలం అచ్చమ్మకుంట తండా సర్పంచ్ నేనావత్ నాయక్ నేడు దేవరకొండ నియోజకవర్గ సీపీఐ, టీ జేఎస్ పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ గారి సమక్షంలో సొంతగూటికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్, పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లోకసాని శ్రీధర్ రెడ్డి, ఎంపీపీ జానీ యాదవ్, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటయ్య గౌడ్, కొర్ర రాంసింగ్ నాయక్, శివయ్య, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# శేశాయికుంట యువకులు బిఆర్యస్లో చేరిక



డిండి, మేజర్న్యూస్ ; మండల పరదిలోని శేశాయి కుంట గ్రామానికి చేందిన యువకులు మంగళవారం బిఆర్యస్ నాయకులు కిషన్నాయక్ ఆద్వార్యంలో ఎమ్మేల్యే రవింద్రకుమార్, నియెజకవర్గ ఇన్చార్జి నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, జగన్లాల నాయక్ సమక్షంలో కాంగ్రేస్ నుండి బిఆర్యస్లో చేరారు. వారికి బిఆర్యస్ ఎమ్మేల్యే అభ్యర్ధి రవింద్రకుమార్ పార్టి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి ఆదర్శ పథకాలు ప్రజలను ఆకర్శించాయని, ముఖ్యంగా యువతను ఆకర్శించాయని తెలిపారు.రైతుబంద్, రైతు బీమా దేశానికే తలమానికమని అన్నారు. పార్టిలో చేరిన ప్రతి కార్యకర్తలకు అన్ని విదాలుగా అండగా వుంటానని హమినిచ్చారు. పార్టిలో చేరిన వారు వరికుప్పల శేఖర్, వరికుప్పల వెంకటేశ్, ముక్క తిరుపతయ్య, కానుగుల వెంకటేశ్, వరికుప్పల నిరంజన్, గండికోట ఇద్దయ్య, వరికుపక్పల రాములు, సైదులు, రాజు దాదాపుగా 20 మంది బిఆర్యస్లో చేరినారు.

# పైళ్ల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

వలిగొండ మేజర్న్యూస్ఃమండల పరిదిలోని వర్కట్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ గ్రామ శాఖ ప్రదాన కార్యదర్శి బంగారి మహేష్ కుమార్ ,గుండు శ్రీను,మీసాల సైదులు,బంగారి వెంకటేశ్,బంగారి ప్రవీణ్,భువనగిరి నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మేల్యే అభ్యర్ది పైళ్ల శేఖర్రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినారు.ఈ సందర్భంగా పైళ్ల మాటలాడుతు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెల్పారు.ఈ కార్యక్రమములో గ్రామ శాఖ అధ్యక్షులు గుండు స్వామి,గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు మీసాల స్వామి,గ్రామ సర్పంచ్ మీసాల శేఖర్ తదితరులు పాల్గోన్నారు.



# కోమటిరెడ్డి సతీమణి సబిత వెంకట్‌రెడ్డి విస్తృత ప్రచారం



నల్లగొండ, మేజర్‌న్యూస్‌: నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని గెలిపంచాలని కోరుతూ ఆయన సతీమణి సబిత వెంకట్‌రెడ్డి, కూరుతు శ్రీనిధిలు మంగళవారం నల్గొండ పట్టణంలోని 31,32 వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మహిళతకు బొట్టు పెట్టి కోమటిరెడ్డిని ఆత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీమ్ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి గతంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుతాయని, నల్గొండ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన మంత్రి పదవిని కూడా త్యాగం చేశాడని అన్నారు. ఈ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 31 వార్డు కౌన్సిలర్ ఖయ్యూంబేగ్, కౌన్సిలర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కేసాని కవిత, దుబ్బ రూప, గాదె ఉమారాణి, రఫీ, ముజ్జు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ భీమాతో.. ఇంటింటికి ధీమా

## – 24 గంటల కరెంటు కావాలా.. 3 గంటలు కావాలా?



దేవరకొండ, మేజర్‌న్యూస్‌: దేవరకొండ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం, ఆశీర్వదించండి అండగా ఉంటాం,దేవరకొండ పట్టణం లోని 6వ వార్డులో ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి రామవత్ శ్యామల రవీంద్ర కుమార్, తెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కండ్లలా చూస్తూ పరిపాలన సాగిస్తున్నారని, బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికీ కేసీఆర్ భీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు 24 గంటల కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఎటేస్తారో, 3 గంటల కరెంటు ఇస్తామంటున్ని కంగ్రెస్ కు ఓటేస్తారో ప్రజలు ఆలోచించి, నిర్ణయం తీసుకోవాలనీ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి రమావత్ శ్యామల రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని 6వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ,ఆప్యాయంగా పలకరిస్తూ, అందరితో మమేకమౌతూ ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేవరకొండ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని గుర్తు చేశారు. గతంలో రైతులు కరెంటు, ఎరువులు, విత్తనాల కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేసేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులకు ఆ పరిస్థితి లేదన్నారు. రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్నారన్నారు. రైతు బంధు, రైతు భీమా వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీజేపి పాలిత రాష్ట్రాల్లో రైతు భీమా,రైతు బంధు, ఉచిత కరెంటును ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆశీర్వదించండి అండగా ఉంటాం అన్నారు. మరోసారి గెలిపిస్తే మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3000 అందించ నున్నట్లు తెలిపారు. రూ.400 కు గ్యాస్ సిలిండర్‌ను అందిస్తారన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన 93 లక్షల కుటుంబాలకు రూ.5 ల క్షల కేసీఆర్ భీమా పథకాన్ని అమలుచేయనున్ననట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చెన్నయ్య, బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బోడ్డుపల్ల కృష్ణ, పల్లెపు అశోక్, శ్రీను, తిరుపతయ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని సూచి మరోసారి ఆశిర్వదించండి

## కారు ప్రచార జోరు దూసుకెల్లుతున్న బిఆర్‌యస్



దేవరకొండ, మేజర్‌న్యూస్ ; అభివృద్దిని సూచి మరోసారి అశిర్వదించండి అంటు కారు ప్రచార జోరు దేవరకొండ నియెజకవర్గంలో బిఆర్‌యస్ అభ్యిర్ధి రామవాత్ రవింద్రకుమార్ ఎన్నికల ప్రచార జోరు దూసుకెల్లుతుంది. నిత్యం వివిద పార్టిల కార్యకర్తలు బిఆర్‌యస్‌లో చేరడంతో ప్రచారం జోరుగా సాగుతంది, ప్రచారంలో భాగంగా మంగళవారం దేవరకొండ మండలం గోట్టిముక్కల , బాద్యానాయక్ తండ, కర్నాటి పల్లి, జర్పుల తండ, సూర్యనాయక్ తండ, గన్యనాయక్ తండ, అచ్చుమ్మ కుంట, జటావత తండ, కోర్రతండ, ముదిగోండ, కమలాపురం, కట్టుకొమ్మ తండాల్లో పార్టి నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సంర్బంగా పార్టిలో కలిసిన కార్యకర్తలకు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు గోట్టిముక్కల ప్రాజేక్టుతో ఈ ప్రాంతం శ్యాషశామలం అయిందని, ప్రభుత్వ పథకాలు దాదాపుగా అందరికి అందాయని తెలిపారు. ఓటేసిన ప్రతి సారి రెండు గంటల కరెంటు కట్ చేసి పాపం కాంగ్రెస్ పార్టిదని, కాని ప్రజల జీవితాల్లో వెలుగును నింపేది బిఆర్‌యస్ పార్టి అని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ప్రభుత్వాన్ని, రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రజలు ఎప్పుడు మర్చిపోరని, కారుగుర్తుపే ఓటు వేసి అత్యదిక మేజార్టితో గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుతా అమిత్ రెడ్డి, బిల్యానాయక్, కిషన్ నాయక్, హనుమంతు వెంకటేశ్ గౌడ్, మారుపాకులు సురేష్ గౌడ్, టివిఎన్ రెడ్డి, చింతపల్లి సుభాష్, తదితరులు పాల్గోన్నారు.

# అడవిదేవులపల్లి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : ఈ రోజు అడవిదేవులపల్లి మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకరనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు రమావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో 15, 16 తేదీలలో మిర్యాల గూడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎల్ఆర్ గారి ప్రచారం ఉన్నది కావున ఈ ప్రచారాన్ని విజయవంతం చేయాలని చె ప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గోపగాని హనుమంతు, బండి నాగేశ్వరరావు, కలకొండ హ రీష్, హనుమయ్య రామావత్ దశరథ రామ్, భిక్షం తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

నూతనకల్, మేజర్‌న్యూస్‌: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వెంకేపల్లి, లింగంపల్లి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న సమక్షంలో మంగళవారం భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహోనించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయని



బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి దేశాన్ని రక్షించిన, అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిన కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. రానున్న ఎన్నకలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లె కృష్ణా రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ, కట్ట మల్లారెడ్డి, తోణుకునూరు సైదులు గౌడ్, మేడిపల్లి అశోక్, పజివుల్లా, మీద పార్టీల నుంచి వచ్చిన ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు

## పోలింగ్ రోజున విద్యుత్, రవాణా సౌకర్యం

## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్




సూర్యాపేట, ప్రతినిధి మేజర్‌న్యూస్‌: జిల్లాలో ఎన్నికలు సమీసిస్తున్న తరుణంలో అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల రోజు నిరంతర విద్యుత్ అలాగే ఓటింగ్ సామాగ్ర తో పాటు పోలింగ్ నిర్వహణ సిబ్బందిని కేంద్రాలకు చేర్చేందుకు రవాణా సదుపాయం తప్పక ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యుత్, ఆర్టీసీ, రవాణా శాఖల ద్వారా చేపట్లే సదుపాయాలపై అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హుజూర్‌నగర్ 29 రూట్లు, కోదాడకు 25 రూట్లు, సూర్యాపేటకు 24 రూట్లు అలాగే తుంగతుర్తికి 34 రూట్లు మొత్తం 112 రూట్లు ఏర్పాటు చేశామని ఎన్నికల సిబ్బంది, సామాగ్రి తరలింపులో ఎక్కడకూడా వాహన ఇబ్బంది కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని ఆర్టీసి, రవాణా శాఖ అధికారులను ఆదేశిస్తూ విద్యుత్ శాఖ సిబ్బంది ప్రతి కేంద్రంలో నిరంతరం విద్యత్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ కేంద్రాలలో ఎన్నికల నిబంధ నలకు లోబడి ఎన్నికల సిబ్బంది, ఓటర్లు ఎక్కడ కూడా ఇబ్బందులు పడకుండా కనీస సదుపాయాలు కల్పించాలని సూచించారు. సెక్టార్ అధికారులు తప్పక పోలింగ్ కేంద్రాలను నిరంతరం పరిశీలన చేయాలని అలాగే సమస్యలను సత్వరమే నివృత్తి చేయాలని సూచించారు. జిల్లాలోని నియోజకవర్గాలకు ఎన్నికల కమిషన్ నియమించిన సాదారణ పరిశీలకులు ఆయా పరిధలో గల పోలింగ్ కేంద్రాలకు పరిశీలన చేస్తున్నందున మిగిలి ఉన్న ఏర్పాట్లను త్వరగా పూర్తి చేసి అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.టి.ఓ వెంకట రెడ్డి, విద్యుత్ శాఖ ఏస్. ఈ సతీష్ పాల్ రాజ్, ఏ. ఈ.ఆర్.ఓ లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# "హోలీ బైబిల్"ను బహుకరించిన పిన్నింటి స్టాన్లీ



భువనగిరి మేజర్‌న్యూస్ : భువనగిరి నియోజక వర్గం నుండి కాంగ్రేస్ పార్టీ ఎమ్మేల్యే అభ్యర్ధిగా కుంభం అనిల్ కుమార్‌రెడ్డి గెలవాలని కోరుతు,వారి కుమారుడు కుంభం శ్రీరామ్‌రెడ్డికి ,భువనగిరి జిల్లా కాంగ్రేస్ మైనార్టీ క్రిస్టియన్ నాయకులు పిన్నింటి స్టాన్లీ "హోలీ బైబుల్"ను బహుకరించారు.ఈ సందర్భంగా మంచి పాలకుడు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి గెలచి ప్రజలకు సేవ చేయాలని,అందుకు యేసుక్రీస్తు తన దీవెనలను అయనపై కుమ్మరించాలని ప్రార్దించారు.వీరి వెంట భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేష్,జానీ,నరాల జహంగీర్,కోళ్ల జహంగీర్,పోన్నాల హరికృష్ణ,బుషపాక రాజు,ఉడుత సిద్దులు,ఏశాల రాజు తదితరులు పాల్గోన్నారు.

# మూడోసారి అధికారంలోకి బిఆర్ఎస్ : కేటీఆర్

## అభివృద్ధి కావాలంటే టిఆర్ఎస్ రావాలి

### అధికారంలోకి రావాలని ప్రతిపక్షాలు అవాకులు చవాకులు





చిట్యాల, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ కావాలా 24 గంటల కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ కావాలా అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పురపాలక ఐటి శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల పట్టణంలో నిర్వహించిన రోడ్ షో లో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నకిరేకల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిస్థితులు ఎట్లా ఉండెనో కేసీఆర్ నాయకత్వంలో ఇప్పుడు పరిస్థితులు ఎట్లా ఉన్నాయో ప్రజలు ఆలోచించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఐదు లక్షల జీవిత బీమా అందిస్తామని, 18సం.లు నిండిన ఆడబిడ్డలకు సౌభాగ్య లక్ష్మి పథకం పేరుతో నెలకు ముడు వేలు అందిస్తామని, బిజెపి ప్రభుత్వం నాలుగు వందలు ఉన్న గ్యాస్ ని 12వందలకు పెంచిందని కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నాలుగు వందలకే గ్యాస్ అందజేస్తామన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 93 వేల మందికి రైతు బంధు పథకం కింద వేయి కోట్ల రూపాయలను అందించామన్నారు.అలాగే 43 వేల మందికి ఆసరా పెన్షన్లు,10వేల పై చిలుకు మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద లబ్ది పొందారని,రామన్నపేటలో 50 పడకల ఆసుపత్రిగా పునరుద్ధరణ, నకిరేకల్ లో 32 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని,ఐదు కోట్ల రూపాయలతో డిగ్రీ కళాశాలను కూడా మంజూరు చేశామన్నారు. ఇవన్నీ బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగినవేనన్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని అంటున్నారు. ప్రతి ఒక్క పథకం కళ్ళముందే కనబడుతుంటే అధికారంలోకి రావాలని అపోహాలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ కావాలా 24 గంటలు కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ అన్నారు.కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఎదుర్కోవడానికి పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు ప్రయత్నం చేస్తున్నారని ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా బిఆర్ఎస్ పార్టీదే అధికారమని అన్నారు.ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కొన్ని అభివృద్ధి పనులను కోరారని చిట్యాల మండలంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని అలాగే యువతకి ఉపాధి కోసం వెలిమినేడులో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసి అవకాశాలు కల్పించాలని కోరారని, ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తి చేయడం,చిట్యాల జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అడిగారని ఇవన్నీ పూర్తి కావాలంటే మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ కూడా కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతు ధర్మానికి అధర్మానికి జరుగుతున్న యుద్ధమే నకరికల్ నియోజకవర్గం ఎన్నికలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరానని పెండింగ్ ప్రాజెక్టులు పిలాయిపెల్లి ధర్మారెడ్డి కాల్వ పనులను దాదాపు పూర్తి చేయించానని మిగతా పనులను కూడా త్వరలో పూర్తి చేయిస్తానన్నారు. ఇప్పటివరకు చిట్యాల మున్సిపాలిటీని 39 కోట్లతో సిసి రోడ్లు డ్రైనేజీలు వైకుంతధామం కమ్యూనిటీ భవనాలు నిర్మించి ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామన్నారు.అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని వారు ఇబ్బందులకు గురి చేస్తూనే ఉన్నారని ఎవరెన్ని కుట్రలు చేసినా నకిరేకల్ లో ఎగిరేది బిఆర్ఎస్ జెండా నేనని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి,షీప్ అండ్ గొట్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు,నల్లగొండ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, యాదాద్రి జిల్లా జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి,రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి,చెరకు సుధాకర్, గుత్తా అమిత్ రెడ్డి,ఎంపీపీలు కొలను సునీత వెంకటేష్ గౌడ్,సూది రెడ్డి నరేందర్ రెడ్డి,కన్నెబోయిన జ్యోతి బలరాం యాదవ్,జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి,మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల ఐలయ్య,పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు వివిధ మండలాల సర్పంచులు, ఎంపిటిసిలు వివిధ హొదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళారులు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. అనంతరం సుదర్శన హెూమం, నిత్య తిరు కళ్యాణోత్సవ వేడుకలను నిర్వహించారు. పాత గుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగేశ్వరుడిని కొలిచి చరమూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 28,84,134.

# భువనగిరిలో 18వ మండల పూజ మహోత్సవము

## – బెలిదె వెంకటేష్

భువనగిరి మేజర్‌న్యూస్ః శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయము శబరి నగర్ కాలనీ భువనగిరిలో ఈనెల 16.11.2023 గురువారం నుండి మహ సుదర్శన హోమం బ్రహ్మశ్రీ శివకిరణ్ శర్మ చండి ఉపాసకులు ఆద్వర్యంలో మొదలై 27.12.2023 వరకు బుదవారం మండల పూజతో ముగింపు ఉత్సవం జరుగునని దేవాలయ చైర్మన్ బెలిదె వెంకటేష్ తెల్పారు.ఈ సందర్భంగా బెలిదె వెంకటేష్ మాటలాడుతు శబరిలోని అయ్యప్ప దేవాలయంలో జరుగు పూజాలు కేవలం మన భువనగిరిలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలోనే నిర్వహంచబడుతుందని తెల్పారు.ఈ ఆలయంలో ప్రతి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని,కోరిన కోర్కెలు నేరవేరుతున్నాయని తెల్పారు.ఈ 18వ మండల పూజ సందర్భంగా అయ్యప్పలకు నిత్యాన్నదానం కొరకు శ్రీమతి మరియు శ్రీ ఇమ్మడి సోమనర్సయ్య ధ॥మారాణి సూర్యపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నిత్యాన్న ప్రసాద వితరణకు 50 క్వింటాల బియ్యాన్ని అందించినారని తెల్పారు.కమీటి తరుపున వారికి ప్రత్యేక వంధనాలు తెల్పారు.ఈ మండల పూజకు మండల పరిదిలోని స్వాములు అతధ్యిక సంఖ్యలో పాల్గొంటారని తెల్పారు.ఈ కార్యక్రమములో దేవాలయ చైర్మన్ బెతిదె వెంకటేష్,అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు,దిడ్డి సత్యం ప్రదాన కార్యదర్శి,కోశాధికారి శ్యాంసుందర్ ఘతాని,మాజీ చైర్మన్ అయిత రాములు,మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్,గాదె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# ఇండిపెండెంట్ అభ్యర్థిగా అతహర్‌ను గెలిపించండి



భువనగిరి మేజర్‌న్యూస్ఃగత రెండు సంవత్సరాలుగా భువనగిరి జిల్లాలోని ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తు,నేడు ఈ ఎన్నికల్లో ఇండిపెవడెంట్ అభ్యర్ధిగా మీ ముందుకు వస్తున్నానని అతహర్ తెల్పారు.ఈ సందర్భంగా మాటలాడుతు భువనగిరిగి స్దానికుడిగా, యువకుడిగా, విద్యావంతుడుగా మీ ముందుకు వస్తున్నానని, భువనగిరి నియోజకవర్గంలోని సమస్యలపై పోరాడిన వ్యక్తిగా, భువనగిరి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ప్రభుత్వ సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రి, మూసీ ప్రక్షాళన,రుద్రవేల్లి బ్రిడ్జీ,భీమలింగ కాలువపై పోరాటాలను చేసానని తెల్పారు. గత ప్రభుత్వా హయంలో మైనార్టీలపై జరిగిన అన్యాయంను గుర్తు చేస్తు ఆవేదన వ్యక్తం చేస్తు,మైనార్టీల తరుపున ప్రశ్నించే గోంతుకగా మీ ముందుకు వస్తున్నానని,తనను అధిక మోజార్టీతో గెలాపొంచాలని ప్రజలను కోరారు.

# బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి పైళ్లకు బ్రహ్మరధం పడుతున్న ప్రజలు



భువనగిరి మేజర్‌న్యూస్ఃగత 10 సంవత్సరాల కాలంలో భువనగిరి నియోజకవర్గంలోని గ్రామాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అబివృద్ధి మరియు సంక్షేమ పధకాలకు నేడు ,బీఆర్ఎస్ ఎమ్మేల్యే అభ్యర్ధిగా సోటి చేస్తున్న పైళ్ల శేఖర్‌రెడ్డికి ఎన్నికల ప్రచారంలో ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారు.అందులో భాగంగా ఎన్నికల్లో ప్రచారం నిమిత్తం మండల పరిదిలోని బస్వాపూరం, ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి, వడాయిగూడెం, ముస్త్యాలపల్లి,వీరవెల్లి ,చందుపట్ల, చీమలకొండూరు, గ్రామాలలో ఎమ్మేల్యే పైళ్ల శేఖరెడ్డి ప్రచారం నిర్వహించినారు.ఈ సందర్భంగా మాటలాడుతు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్నామని, రైతులకు రైతు బీమా,రైతు బంధు,పేదలకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు,పేదలకు అనేక కరాల సంక్షేమ పధకాలను అందిస్తున్నామని తెల్పారు.రైతుల పట్ల చిత్త శుద్దిలేని కాంగ్రెస్ పార్టీ నేడు రైతులకు 24 గంటలు వద్దు 3 గంటలు కరెంట్ చాలు అంటుందని,ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన బుద్ది చేప్పి,తనను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ గల్లంతు అవ్వాలని కోరారు.ఈ కార్యక్రమములో మండల బీఆర్ఎస్ అద్యక్షులు జనగాం పాండు,యువ నాయకులు జడల యశీల్ గౌడ్,ఎంపిపి నిర్మాల,నోముల పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి కాంగ్రేస్ ప్రచారం

న కిరేకల్, మేజర్‌న్యూస్ః నకిరేకల్ మండలంలోని గ్రామాలలో నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం నకిరేకల్‌లోని గోల్లగూడెం, మంగళపల్లి గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతీ ఓటర్‌కి కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను గురించి వివరించారు. రానున్న ఎన్నికలల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్ధి వేముల వీరేశాన్ని అత్యధిక మెజార్టీలో గెలిపించాలని ప్రజలను అభ్యర్ధించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని 132/33 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్‌లో పరిధిలో బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు శాలిగౌరారం ట్రాన్స్‌కో ఎఈ గోగుల శ్రీధర్ తెలిపారు. శాలిగౌరారంలోని 132/33 కె.వి సబ్ స్టేషన్‌లో మరమత్తులు చేస్తున్న దృష్ట్యా శాలిగౌరారం, ఆకారం, భైరవునిబండ, వంగమర్తి, వల్లాలలోని 33/11కెవి సబ్ స్టేషన్‌లకు విద్యుత్ సరఫరా నిలిపినేస్తున్నందున మండల వ్యాప్తంగా కరెంట్ ఉండదన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులంతా సహకరించాలని ఎఈ శ్రీధర్ కోరారు.

# ఎమ్మేల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని ఇంటికి సాగనమ్ముపుదాం

## – ఎన్ఎస్‌యూఐ



భువనగిరి, మేజర్‌న్యూస్ ః గత 10 సంవత్సరాలుగా భువనగిరి నియోజక వర్గంను స్దానికేతురుడు,అబివృద్ధి నిరోధకుడు ప్రస్తుత ఎమ్మేల్యే బీఆర్ఎస్ ఎమ్మేల్యే అభ్యర్ది పైళ్ల శేఖర్‌రెడ్డిని ఇంటికి పంపి,స్దానికుడు కాంగ్రేస్ పార్టీ ఎమ్మేల్యే అభ్యర్ది కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని ఎమ్మేల్యేగా గెలిపించుకుందాం అని ఎన్ఎస్‌యూఐ అసేంబ్లీ అధ్యక్షులు బొల్లెపల్లి వినయ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నకు ముక్య అతిధిగా జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ పాల్గోని మాటలాడుతు రానున్న ఎన్నికల్లో భువనగిరి పట్టణంలోని 35 వార్డులలో కాంగ్రేస్ ఎమ్మేల్యే అభ్యర్ది కుంభం అనిల్ కుమార్‌రెడ్డి గెలిపించాలని కోరుతు ఇంటింటికి ప్రచారం చేయనున్నట్టు తెల్పారు. గత 10 సంవత్సరాలుగా భువనగిరి నియోజక వర్గంలో పైళ్ల శేఖర్‌రెడ్డి విద్యార్దులకు చేసినది ఏమి లేదని అన్నారు. యువత నిరుద్యోగులుగా మారినారని తెల్పారు. కెజి టూ పీజీ ఉచితంగా అందిస్తామని చెప్పి ఇచ్చిన హమీని అమలు చేయలేదని అన్నారు. ఇటివల కాంగ్రేస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన "ఆరు గ్యారంటి " హమీలను వివరించడం జరుగుతుందని,స్దేనిక నాయకుడు కుంభంను గెలిపించు కుంటామని తెల్పారు. ఈ సమావేశంలు పలువురు నాయకులు పాల్గోన్నారు.

# కీర్తి నరసయ్యకు నివాళులర్పించిన మంత్రి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ మండల సోషల్ మీడియా అద్యక్షుడు కీర్తి యలమంచయ్య తండ్రి కీర్తి నరస య్య అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందగా రాష్ట్ర మంత్రి టిఆర్ఎస్ సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మంగళవారం వారి స్వగృహానికి విచ్చేసి నరసయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షు డు కీర్తి వెంకటరాజు, నాయకులు మండాది నగేష్, చెన్ను శ్రీనివాసరెడ్డి, మిరియాల వెంకటేశ్వర్లు, తూముల ఇంద్రసేనారావు, నల్లపు శ్రీను, సైదులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలు ఆకస్మిక తనిఖీ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల పరి శీలకులు బాలకిషన్ షిండే మం గళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 136, 137 బూత్‌లలో ఏర్పాటు చేసిన వసతులను ఆకస్మి కంగా పరిశీ లించి మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని, పోలింగ్ బూతులలో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా వికలాం గులకు, వృద్ధులకు వీల్ చైర్లు, రాంపులు ఏర్పాటు చేయాలని ఎలాంటి అవాంఛనీత సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలు విఘాతం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంఈఓ నకరికంటి రవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుందరి మట్టయ్య, కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి షేక్ అఖిల్, బిఎల్వో వజ్రమ్మ, విగ్నేష్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డి.ఎస్.ఓ

## డీఎస్ఓ వెంకటేశ్వర్లు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడి చర్లపల్లి గ్రామ పంచాయతీ సమీపంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తెచ్చిన ధాన్యాలలో తాలు, తేమ లేకుండా అరబెట్టుకొని తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా మ్యాచర్ వచ్చిన వడ్లను వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 1,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని, రైతుల కాతాలలో ఇప్పటివరకు 250 కోట్ల రూపాయలను వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని తెలియజేశారు. వర్షాలు వచ్చే సూచనలు ఉండడం వల్ల రైతులు తమ వడ్ల కుప్పలపై కవర్లను కప్పి ఉంచాలని త్వరితగతిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సూచించారు. డీఎస్ఓ తోపాటు వెంట జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాజేందర్,డిటిసిఎస్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, కొండమల్లేపల్లి సీఈఓ తిరుపతిరెడ్డి, కేంద్ర నిర్వాహకులు పాపిరెడ్డి రైతులు తదితరులున్నారు.

# కంకణాల సమక్షంలో పలువురు బిఆర్ఎస్‌లో చేరిక



చింతపల్లి, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి సమక్షంలో గొల్లపెల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గొల్లపల్లి, సమైక్య నగర్, సాకలి శేరిపెల్లి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు కంకణాల వెంకట్ రెడ్డి తెలిపారు. పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఇంటింటా ప్రచారం హర్షిత రెడ్డి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి కూతురు గొంగిడి హర్షిత రెడ్డి. 2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన ఆలేరు అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డిని ప్రజలు తమ ఓటుతో మరోసారి ఆశీర్వదించాలని విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి కూతురు గొంగిడి హర్షిత రెడ్డి కోరారు. రఘు నాథపురంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ మ్యాని ఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.



## మునుగోడు అభివృద్దే లక్ష్యంగా ఈ ప్రాంత బిడ్డగా వస్తున్న

# నా సోదరుడు కృష్ణారెడ్డిని గెలిపించండి

## – చలమల్ల నరసింహారెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : భీఆర్ఎస్ పాల నలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, ప్రాజెక్టుల పేరుతో వేలకోట్ల రూపాయలు కేసీఆర్ కుటుంబం దోచుకున్నారని మును గోడు బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి సోదరుడు చలమల్ల నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలం దామె ర గ్రామంలో ఉన్న చలమల్ల క్యాంపు కార్యా లయంలో కృష్ణారెడ్డి సోదరుడు నరసింహా రెడ్డిని సూర్యా దినపత్రిక పలకరించగా వారు మాట్లాడుతూ.. నా సోదరుడు చలమల్ల కృష్ణారెడ్డి డబ్బు, పదవి వ్యామోహం తో రాజకీయాల్లోకి రాలేదని, మునుగోడు ప్రాంతం అభివృద్దే లక్ష్యం గా ఈ ప్రాంత బిడ్డగా ప్రజల ముందుకు వస్తున్నారని, ప్రజా సేవలో ముందుండే నా సోదరుడు చలమల్ల కృష్ణారెడ్డికి మునుగోడు ప్రజలు పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రజా చైతన్య యాత్ర ద్వారా నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి, ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలతో పాటు, ప్రజా సమస్యలు కూడా నా సోదరుడు చలమల్ల కృష్ణారెడ్డి చూశారని, వాటన్నిటిని తీర్చ గల సత్తా ఉన్న నాయకుడు నా సోదరుడు చలమల్ల కృష్ణారెడ్డి అని, మునుగోడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్‌గా తీర్చిదిద్దాలనుకునే సంకల్పంతో రాజకీయాల లోకి వచ్చిన ప్రజా సేవకుడు చలమల్ల అన్నారు. మునుగోడు నియోజకవర్గం తరతరాల నుండి పాలించిన పాలకుల వల్ల అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. తన స్వార్థం కోసం పార్టీలు మారే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికీ, నియోజకవర్గంలో కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాణ్యత లేని పనులు చేయించి, అదే అభివృద్ధి అని చెబుతున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కీ మునుగోడు ప్రజలే తమ ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. మునుగోడు ప్రాంత బిడ్డగా బిజెపి అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న నా సోదరుడు కృష్ణారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు.

# సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరడంతో ప్రజలు భీఆర్ఎస్ వైపే ఉన్నారు

## – కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి అరుణ

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరడంతో ప్రజలందరూ బిఆర్ఎస్ ప్రభుత్వం పై సంతోషంతో ఉన్నారని మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి అరుణ తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని పలు వార్డులలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి కూసుకుంట్ల అరుణ, తన కుటుంబ సభ్యులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉప ఎన్నిక తర్వాత సుమారు 48 కోట్లతో చౌటుప్పల్ మున్సిపాలిటీని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అభివృద్ధి పరచారని. మున్సిపాలిటీలో ప్రతి వార్డులో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలతో అభివృద్ధిలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కన్నుల పండుగగా కనబడుతుందని నిత్యం ప్రజా సేవలో ఉండే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తామని ప్రచారంలో ప్రజలు తెలుపుతున్నారని అన్నారు. ప్రజా సేవ చేసే ప్రజా నాయకుడికి ప్రజలు పట్టం కడతారని ఈ సార్వత్రిక ఎన్నికల్లో కూడా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో ప్రజలే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాశం సంజయ్ బాబు, గంగ రాములు, గుండెబోయిన వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి గాదరి కిషోర్‌కు గెలిపించండి

## - కమల



మోత్కూర్, మేజర్‌న్యూస్ః తుంగతుర్తి నియోజకవర్గంలో గత 10 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో స్దానిక ఎమ్మేల్యే గాదరి కిషోర్ సారద్యంలో అబివృద్ది జరిగినదని అయన సతిమణి కమల అన్నారు. ఈ సందర్బంగా మోత్కూర్ పట్టణంలో పట్టణ మహిళ నేతలతో కలసి ఇంటింటికి తిరిగి గాదరి కిషోర్ చేసిన అబివృద్దిని వివరించారు. గతంలో ఈ ప్రాంతం కరువు కాటకాలతో అల్లాడుతు ఉండేదని, నేడు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నాయకత్వంలో పేదలకు అనేక సంక్షేమ పధకాలను అమలు చేసినారని తెల్పారు. గత రెండు సంవత్సరాలు చేసిన అబివృద్దిని చూసి 3వ సారి కూడ గెలిపించి ఈ ప్రాంత అబివృద్దికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమములో మున్సిపాల్ చైర్మన్ తీపి రెడ్డి సావిత్రి, ఉపాధ్యక్షులు వెంకటయ్య, ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్‌పిటీసీ గోరుపల్లి శారద, కౌన్సిలర్లు గుర్రం కవిత, ల్కేల సుజాత, పురుగుల వెంకన్న, విజయ పాల్గోన్నారు.

# గ్రామాల అభివృద్ధి, సంక్షేమం బీజేపీతోనే సాధ్యం

## గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించిని ఎమ్మెల్యే అభ్యర్థి మొగులయ్య



నకిరేకల్, మేజర్ న్యూస్ ః గ్రామాల అభివృద్ధి ప్రతీ ఒక్కరి సంక్షేమం బీజేపీతోనే సాధ్యం అవుతుందని నకిరేకల్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నకిరేకంటి మొగులయ్య అన్నారు. మంగళవారం నకిరేకల్ మండలంలోని తాటికల్, మండలాపురం, చందుపట్ల గ్రామాలలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొగులయ్య మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నకిరేకల్ ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదన్నారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలు అన్ని వారి కార్యకర్తలకే ఇచ్చుకుని నిజమైన అర్హులకు అన్యాయం చేశారన్నారు. చేసే ప్రతిపనిలో కమీషన్‌లు తీసుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ఆచరణకు సాధ్యంకాని కాంగ్రేస్ హామీలను చూచి ప్రజలు మోసపోవద్దాన్నారు. నరేంద్రమోడి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేయడం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో కమలం పువ్వుపై ఓటు వేసి తమను గెలిపించాలని ఓటర్లను అభ్యర్ధించారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# భువనగిరిని ఐటీ హబ్‌గా మారుస్తా

## అవకాశం ఇవ్వండి నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

## బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి

బీబీనగర్, మేజర్, న్యూస్ః అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే భువనగిరిని ఐటీ హబ్‌గా మారుస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గూడూరు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే భువనగిరిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, భువనగిరిలో ఐటీ పరిశ్రమలను ఏర్పాటు చేసి 30 వేల మందికి పైగా ఉద్యోగ అవకాశాలు క ల్పిస్తానని హమీ ఇచ్చారు. సొంత నిధులతో డిగ్రీ కళాశాలను కట్టిస్తానని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా కుల వృత్తులు నమ్మకొని జీవించే వారికి నత సొంత నిధుల ద్వారా వృత్తి పరికరాలు పంపిణీ చేశానని గుర్తు చేశారు. కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎచ్చ శ్రీకాంత్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ పాలననే శ్రీరామరక్షగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎచ్చ శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలో ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, ప్రతి ఇంటికి మంచినీరు, ఎన్నో సంక్షేమ పథకాలు, దేశంలో ఇంతవరకు ఏ ప్రభుత్వం ఇవ్వలేని రైతుబంధు, రైతు బీమా అమలు చేసిన ఘనత కూడా కెసిఆర్ ది అన్నారు. మూడోసారి ముఖ్యమంత్రి కెసిఆర్ అవుతారని హ్యాట్రిక్ సీఎం ఖాయ మని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అసత్య ప్రచారాలను కార్యకర్తలు, తెలంగాణ ప్రజలు నమ్మబోరని తెలిపారు. అలాంటి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను తెలంగాణ ప్రజ లు వదులుకోరని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. మూడోసారి ముఖ్యమంత్రి కెసిఆర్ కావాలంటే దేవరకొండ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రమావత్ రవీంద్ర కుమార్ ని గెలిపించాలని, కారు గుర్తుకే ఓటు వేయాలని నియోజకవర్గ ప్రజలు అందరూ మద్దతు పలకాలని కోరినారు. దేవరకొండ నియోజకవర్గం గెలుపు రాష్ట్రానికి దిక్సూచిలా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని శ్రావణ్ రెడ్డి, మాజీ వాణిజ్య సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య, పార్టీ మండల యువజన ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రజినీకాంత్, మాజీ పట్టణ అధ్యక్షు లు అంబికా శ్రీను, యువ నాయకులు కొటేష్, షక్కు, నరేష్ పాల్గొన్నారు.

# మోటకొండూరు మండలానికి గొంగిడి సునీత చేసిన అభివృద్ధి ఏంటి ?

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మోట కొండూరు మండలంలో అలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారం కొనసాతగింది. మండలంలోని తేర్యాల, చామాపూర్, కొండాపురం, కదిరేనిగూడెం, నాంచారిపేట, కాటేపల్లి, ముత్తిరెడ్డిగూడెం, చాడ, సికిందర్ నగర్, లో బీర్ల ఐలయ్య పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన బీర్ల ఐలయ్యకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున్న ఘన స్వాగతం పలికారు. కాగ ప్రచారంలో టీడీపీ, సిపిఐ, నాయకులు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ ప్రచారంల్లో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ఉద్యోగం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు, 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని, రైతు భరోసా, పథకం కింద రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15000 రూపాయలు, వ్యవసాయ కూలీలకు వరి పంటకు 500 బోనస్ ఇస్తామని. ఇలా గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం, చేయుత, పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేస్తామని, మండలంలోని కొండాపురం గ్రామాన్ని ఆత్మకూరు మండలంలో కలుపుతామని హామీ ఇచ్చారు.



# కాంగ్రెస్‌కు ఓటేసి మార్పు కోరుకోండి

## నల్లగొండను అభివృద్ధి చేస్తా...

## నల్లగొండ కాంగ్రెస్ శాసనసభ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





కనగల్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఓటేసి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడాలని కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పొనుగోడు, కురంపల్లి, రామచంద్రపురం, ఎడవల్లి, బోయినపల్లి ,బుడవాళ్ళపల్లి బచ్చన్న గూడెం, గ్రామాల్లో నల్లగొండ శాసనసభ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండలో అన్ని విధాల అభివృద్ధి చేసింది కాంగ్రెస్ అని అన్నారు. నల్గొండ అంటేనే నాకు ఆత్మీయత అనుబంధం 30 ఏళ్ల క్రితం మొదలైన నా రాజకీయం నల్లగొండ ప్రజలు ఆశీర్వచనం నేను నాలుగు మార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిచాను. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫ్లోరైడ్ పై మన నిరసనను దేశవ్యాప్తంగా వినిపించానన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు నా మంత్రి పదవిని తృణపాయంగా వదిలి, ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించానన్నారు. నియోజకవర్గంలో కార్మికులకు కర్షకులను ఉద్యోగులను ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఆప్యాయతను పంచుతూ నిరుద్యోగులపై గలమెత్తిన ఏ ఆపద వచ్చిన నేను ముందున్న ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులకు తన వంతు ఆర్థిక సాయం అందిస్తూ వారిని ఆదుకుంటున్నాను. వచ్చే ఎన్నికల్లో వస్తాం గుర్తుకు ఓటేసి దొరల పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడాలన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తెరాస ప్రభుత్వం కాలయాపన చేసింది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ స్కీమ్ లను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మందడి రామచంద్రారెడ్డి, మాజీ జడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిక్షం యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అన్నపురెడ్డి, నాంపల్లి నరసింహ, రాజీవ్, దేవ్ రెడ్డి వెంకట్ రెడ్డి, సర్పంచులు మెరుగు శివయ్య, మాజీ సర్పంచ్ ఓర్సు పెంటయ్య, సురపరెడ్డి ప్రతాపరెడ్డి, ఆయా గ్రామాల్లో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్‌ను విజిట్ చేసిన పోలీస్ అబ్జర్వర్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : విపుల్ కుమార్, ఐపీఎస్, పోలీస్ అబ్జర్వర్ గారు మంగళవారం నాడు యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామం, గౌరాయపల్లి ల లో గల పోలింగ్ స్టేషన్ను విజిట్ చేసి గ్రామంలోని పరిస్థితులను తెలుసుకున్నారు. తర్వాత రాజాపేట మండలంలోని రఘునాథపురం ,రాజాపేట, కాశగూడ, చల్లూరు గ్రామాలకు వెళ్లి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. ఇట్టి విజిటింగ్ లో శివరాం రెడ్డి ఏసిపి యాదాద్రి, సురేందర్ రెడ్డి యాదగిరిగుట్ట రూరల్ సిఐ, రమేష్ యాదగిరిగుట్ట టౌన్ సిఐ మరియు స్థానిక ఎస్సైలు పాల్గొన్నారు.

సూర్య



# కుంభం గెలుపు కొరకు ఇంటింటా ప్రచారం నిర్వహించాన సురేష్




వలిగొండ, మేజర్ న్యూస్ : యువజన కాం గ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటా సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని వేముల కొండ గురునాథ్‌పల్లి మొగిలి పాక గ్రామాల లో డోర్ టు డోర్ క్యాంపెనింగ్ గడప గడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను 6 గ్యారంటీ పథకాలను ప్రచారం చేయడం జరి గింది. భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డిని చేతి గుర్తుకు ఓటు వేయాలని అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని.. అదే విధంగా రైతు రాజ్యం రావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి రెండు లక్షల రైతు రుణమాఫీ వరి పంటకు కనీస మద్దతు ధరకు బోనస్ 500 రూపాయలు అదేవిధంగా కౌలు రైతులకు రైతుబంధు 12 వేల రూపాయలు భూమి ఉన్న రైతులకు సంవత్సరానికి 15000 రైతుబందు ప్రతి రైతుకు ఇస్తామని చెప్పారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తెలియజేసి ప్రతి ఒక్క ఓటర్ మహాశయులను వేడుకున్నారు. రాష్ట్ర ప్రజలు అందరూ కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని వరుణ్‌గౌడ్, అవనగంటి వెంకటేష్, చేగురి బాలకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు నారిశ్రీకాంత్, మండల కార్యదర్శి పడమటి గణేష్ రెడ్డి, శివగౌడ్ పాల్గొన్నారు.

# కోమటిరెడి లక్ష్మి ఇంటింటా ప్రచారం

### - కోమటిరెడ్డి రాజీనామాతో 500 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు

### - పెన్షన్లు కార్డులు రాక మహిళలు అవస్థలు

### - రాజగోపాల్ రెడ్డి ప్రజల మనిషి

### - ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న కోమటిరెడ్డి లక్ష్మి

చండూరు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలం బొడంగి పర్తి, తాస్కన్ గూడెం, ఉడుతల పల్లి గ్రామాలలో గడపగడప ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఓట్లను అడిగారు. ప్రచారాన్ని నారాయణ పురం మండలం నుండి పెట్టమని అందరు మంచి ఆదరణతో ఆశీర్వదిస్తున్నారు. మహిళలు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంతో 10 సంవత్సరాలలో ప్రజలు విసిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్స్, రేషన్ కార్డులు, ఉద్యోగాలు రాక ప్రజలు విసిగిపోయారు. ప్రజలు మార్పు కోరుకుంటు న్నారు. బిఆర్ఎస్ పార్టీ మునుగోడు ప్రజల మీద ప్రేమతో అభివృద్ధి చేయలేదు. రాజగోపాల్ రెడ్డి రాజీనామా భయంతో మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం 500 కోట్లు నిధులు కేటాయించారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయడం తో కేసిఆర్, మంత్రులు, వంద మంది ఎమ్మెల్యేలు మీ కాళ్ళ దగ్గర తీసుకొచ్చారు. ఆరు గ్యారంటీల మీద మంచి విశ్వాసం ఉందన్నారు. మళ్ళీ ఈ సారి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మునుగోడు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. రాజగోపాల్ రెడ్డి ప్రజల మనిషి. కావున ప్రతి ఒక్కరు చేయి గుర్తు మీద ఒటేసి రాజగోపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలనికోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ అబ్బనబో యిన లింగయ్య యాదవ్, ఆవుల మనోహర్, బంగారు గడ్డ ఎంపీటీసీ పల్లె వెంకన్న, గంట సత్తి కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.



# కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం

### ముమ్మరంగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భారత లవకుమార్ అన్నారు. మంగళవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచా రాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్, రాజీవ్ గాంధీ సంఘటన్ జిల్లా కన్వీనర్ గునిగంటి రమేష్, భారత వాసుదేవ్, 12వ వార్డు కమిటీ అధ్యక్షులు వేముల ఆనంద్, బిజిలి కుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్ ,కార్యదర్శి జినుకల జయసూర్య, గంజి రాందాస్, సీతాకృష్ణ, గోలి యాదగిరి, పెండెం కైలా సం, చిక్క బిక్షపతి, గంజి దామోధర్, యూత్ కాంగ్రెస్ నాయకులు గంజి యుగేం ధర్, ఆడెపు అరవింద్, కర్నాటి గణేష్, బోగ భాను, కస్తూరి భాస్కర్, గుత్తి బాలశంకర్, గంజి నరేందర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ మిత్రపక్షాలు

### - బాలునాయక్ గెలు పై లక్ష్యం

### - వెంకటేశ్వర్ రావు



డిండి, మేజర్‌న్యూస్ ; మిత్ర పక్షాలు బలపర్చిన కాంగ్రేస్ అభ్యర్ది నేనావత్ బాలునాయక్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు అన్నారు. మంగళవారం అభ్యర్ది బాలునాయక్ తరుపున ఆ పార్టి నాయకులు మిత్రపక్షమైన సిపిఐ నాయకులు మండల పరదిలోని శాంతిగూడెం, కందుకూర్, ఆకుతోట పల్లి, నిజామ్‌నగర్, చేర్కుపల్లి, చేర్కుపల్లి ఉమ్మడి గ్రామ పంచాయితి తండాలలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా కాంగ్రేస్, సిపిఐ నాయకులు మాట్లాడుతు, గ్రామాల్లో ప్రజలు మార్పును కోరుతున్నారని అలాగే బాలునాయక్‌పై కాంగ్రేస్ పార్టిపై ప్రజలు విశ్వాసం పెంచుకుంటున్నారని అన్నారు. జర్గబోయె ఎన్నికల్లో బాలునాయక్ గెలుపు కాయమని, కాంగ్రేస్ ప్రబుత్వం రావడం కాయమని విర్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షులు నల్లవెల్లి రార్షేష్ రెడ్డి, వాంతిగూడెం గ్రామ సర్పంచ్ చింతలపూడి ఇందిరా భాస్కర్‌రెడ్డి, సిపిఐనాయకులు బోడ్డుపల్లి వెంకటరమణ, బుచ్చిరెడ్డి, సిపిఐ మండల ప్రదాన కార్యదర్శి యస్.కనకాచారి, శైలేష్, రవింద్రశర్మ, టి.విజేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, కాంగ్రేస్ నాయకులు యాదగిరిరావు, బాస్కర్ రెడ్డి, కొల పిచ్చియ్య, హనుమంత రెడ్డి, టి.శేఖర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, రాజు తదితరులు పాల్గోన్నారు.

# ప్రచారం హోరు కాంగ్రెస్ ఆలేరు గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

### బీర్ల ఐలయ్య గెలుపే లక్ష్యంగా ప్రచారం



ఆత్మకూరు(ఎం), మేజర్‌న్యూస్ : ఆలేరు నియోజకవర్గ బీర్ల ఫౌండేషన్ ఛైర్మన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపే లక్ష్యంగా పల్లెర్ల గ్రామంలో గడప గడపకు తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి బీర్ల ఐలయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల గురించి ముఖ్యంగా మహిళలకు ప్రతినె ల 2500 మీయొక్క ఖాతాలో జమ చేయబడుతుందని ప్రతి మహిళకి అదే విధంగా గ్యాస్ 500 రూపాయలకే అందించనున్న దని మహిళలందరికీ కూడా ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం రైతు భరోసా పేరు మీద రైతులకి 15000 కౌలు రైతులకు 12000 రూపాయలు అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు, ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు, విద్యా భరోసా కార్డు మీద చదువుకునే పిల్లలకు 5 లక్షల రూపాయలు అందజేస్తారని ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ సోలిపురం మల్లారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తండ నర్సింహా, వార్డ్ మెంబర్లు సోలిపురం నర్సింహా, పెదగాని వెంకన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంటు లోడి లింగస్వామి, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు రాజు, గుండెబోయిన నవీన్, మోత్కూరు నవీన్, మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే ప్రజల జీవితాల్లో వెలుగులు

### మీ బిడ్డనై వస్తున్నా ఆశీర్వదించండి అండగా ఉంటా

### బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం



నడిగూడేం, మేజర్‌న్యూస్ : బీఆర్ ఎస్‌తోనే ప్రజల జీవితాల్లో వెలుగు లు నిండుతాయని మీ బిడ్డనై వస్తు న్నా ఆశీర్వదించండి అండగా ఉం టా.. అని బిఆర్‌ఎస్ ఎమ్మె ల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.మంగళవారం మండలం లోని కేశవాపురం,వేణుగోపాళ్ళ పురం,బృంధావనపురం,నడిగూడేం గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.తెలంగాణ సిఎం కెసిఆర్ అభివృద్ది సంక్షేమాన్ని రెండు కళ్ళులా చూస్తున్నారని ,బిఆర్‌ఎస్ అధికారం లోని వస్తే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి కెసిఆర్ భీమా పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు.24 గంటలు కరెంటు ఇచ్చే బీఆర్‌ఎస్ పార్టీకీ ఓటేస్తారో..3 గంటల కరెంటు ఇస్తామంటున్న కాంగ్రేస్ కు ఓటేస్తారో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు.మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ది చేసింది బిఆర్‌ఎస ప్రభుత్వం అన్నారు.మిషన్ భఘీరథ ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన తాగు నీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అన్నారు.గతం లో రైతులు కరెంటు,ఎరువులు విత్తనాల కోసం ధర్నాలు చేసేవారని గుర్తు చేసారు.ప్రస్థుతం రైతులకు ఆ పరిస్థితి లేదన్నారు.రైతుల సంక్షేమానికి కెసిఆర్ వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటు అందిస్తున్నారన్నారు.కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలన్నారు.ఈకార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు యాతాకుల జ్యోతి మధు బాబు,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు,సొసైటీ ఛైర్మన్ గోసుల రాజేష్,పుట్టా రమేష్, బిఆర్‌ఎస్ నాయకులు పాలడుగు ప్రసాద్,దేవబత్తిని సురేష్ ప్రసాద్,అనంతుల ఆంజనేయులు, మరుతి ఉపేందర్,బడేటి చంద్రయ్య,చలపతి పాతకోట్ల నాగేశ్వరావు, పోటు ప్రసాద్,గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న,ఉపేందర్,బొల్లం శ్రీను,దున్న సుధాకర్, దాసరి శ్రీను ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గోన్నారు.